


Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 173 | మంగళవారం 09 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## చైనాలోని ఆ ప్రావిన్స్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాం

- గ్లోబల్ సదస్సులో రేవంత్ రెడ్డి
- కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందన్న ముఖ్యమంత్రి
- 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామన్న ముఖ్యమంత్రి
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది మా ఆశయమని వెల్లడి




**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 08**

చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్వాంగ్‌డాంగ్ రెండు దశాబ్దాల్లోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో ఆయన మాట్లాడుతూ, కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది తమ ఆశయమని అన్నారు.

- మిగతా 2లో..

## జాతీయ సగటును మించిన ఏపీ జీఎస్‌డీపీ...

- గణాంకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- 2025-26 తొలి అర్ధ సంవత్సరంలో 10.91 శాతం జీఎస్‌డీపీ వృద్ధి నమోదు
- పారిశ్రామిక రంగంలో 12.05 శాతం, సేవల రంగంలో 11 శాతం వృద్ధి
- గత ఐదేళ్లలో రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నష్టపోయిందన్న సీఎం
- తలసరి ఆదాయం జాతీయ సగటును దాటి రూ.2.66 లక్షలకు చేరింది
- ఈ ఆర్థిక సంవత్సరానికి 17.11 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యమని వెల్లడి



**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 08**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ తిరిగి ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిరేటు 10.91 శాతంగా నమోదైంది. ఇదే కాలానికి జాతీయ సగటు 8.8 శాతంతో పోలిస్తే ఇది గణనీయంగా అధికం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రంగాల వారీగా ఆర్థిక ప్రగతి వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక రంగం తిరిగి గాడిలో పడిందని, అన్ని రంగాల్లోనూ సానుకూల వృద్ధి కనిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**రంగాల వారీగా ప్రగతి ఇలా...!**

2025-26 రెండో త్రైమాసికం నాటికి వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో బలమైన వృద్ధి నమోదైనట్లు సీఎం వివరించారు. ఈ త్రైమాసికంలో వ్యవసాయ, అనుబంధ రంగాల స్థూల విలువ జోడింపు (జీవీఏ)

- మిగతా 2లో..



## 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'...

- మొదటిరోజు రూ.1.88 లక్షల కోట్ల ఒప్పందాలు
- డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులు
- డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్ల పెట్టుబడులు
- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్ల పెట్టుబడులు

2లో



### కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు
## సుప్రీంకోర్టు నోటీసులు

- వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ పిటిషన్
- పిటిషన్ దాఖలు చేసిన కే. శంకర్ అనే వ్యక్తి
- సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణ

2లో

## వందేమాతరంపై పార్లమెంట్‌లో చర్చ..

- అందుకేనంటూ ప్రియాంక గాంధీ ఆరోపణ
- వచ్చే ఏడాది బెంగాల్‌లో ఎన్నికలు ఉన్నందునే చర్చ చేపట్టారన్న ప్రియాంక గాంధీ
- ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే చర్చ అని విమర్శ
- వందేమాతరంపై చర్చ పెట్టినట్లే నెహ్రూపై కూడా చర్చిద్దామని సూచన

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 08**



పశ్చిమ బెంగాల్‌లో వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందునే పార్లమెంటులో వందేమాతరం గేయంపై చర్చ చేపట్టారని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ ఆరోపించారు. వందేమాతరం 150వ వార్షికోత్సవాల సందర్భంగా ఆ గేయంపై సభలో చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బెంగాల్‌లో త్వరలో

- మిగతా 2లో..

## వేద పారాయణదార్ పోస్టుల తుది ఫలితాల్లో అక్రమాలకు ప్రణాళిక



- నకిలీ మార్కుల జాబితాలో ఎగ్జామినర్ల సంతకాలు!
- తమిళ వాట్సాప్ మెసేజ్‌తో కుట్ర బహిర్గతం
- తమకు న్యాయం జరిగేనా?? అంటూ తెలుగు ప్రాంత బ్రాహ్మణుల ఆందోళన

**తిరుపతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:**

టీటీడీలో వైసీపీ ఛాయలు కనిపించకూడదన్న లక్ష్యంతో ఓవైపు చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి చరిత్రత్మక ప్రణాళికలతో ముందుకు వెళ్తుంటే.., మరోవైపు వారి లక్ష్యాలను దెబ్బకొట్టేందుకు వైసిపి బ్యాచ్ ప్లాన్లు మీద ప్లాన్లు వేస్తూ తమదైన శైలిలో ప్రణాళికలు రచిస్తున్నాయి. టీటీడీ ఉన్నతాధికారులు అత్యంత కీలకంగా భావిస్తున్న వేద పారాయణదార్ పోస్టుల తుది ఫలితాల్లోనూ.. అక్రమాలకు పాల్పడేందుకు రచిస్తున్న ప్రణాళికలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. టీటీడీలో సుదీర్ఘ అనుభవం, కిందిస్థాయి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయగల నైపుణ్యం, ఉన్నతాధికారుల ఆదేశాలకు వక్రభాష్యాలు జోడిస్తూ ఫైలు నడపడంలో ఉన్న చతురత ఫలితంగా వైసిపి బ్యాచ్ అడుగడుగునా టిటిడి ఉన్నత అధికారుల లక్ష్యాలకు గండి కొట్టే ప్రయత్నాలను ఏమాత్రం ఆపడం లేదు.

**"స్లీపర్ సెల్స్"లా వైసీపీ బ్యాచ్**

టీటీడీలో ప్రభుత్వం అనేక సంస్కరణల చర్యలు ప్రారంభించినప్పటికీ.. వారికి ఎదురీదేందుకు

- మిగతా 3లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# చైనాలోని ఆ ప్రావిన్స్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాం

(మొదటిపేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలను, అభిప్రాయాలను స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలనేది తమ ఆశయమని అన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడితే అసాధ్యమేమీ కాదని అన్నారు. అందరి సహకారంతో లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోనే తెలంగాణ కొత్త రాష్ట్రమని, దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నప్పటికీ, 5 శాతం ఆదాయం ఇస్తున్నామని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని అన్నారు. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని అన్నారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకు వెళుతున్నామని అన్నారు. అది 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. ఇక్కడ కూడా గ్వాంగ్‌డాంగ్ నమూనాను అమలు చేయదలిచామని అన్నారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలు మాకు ఆదర్శమని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# వందేమాతరంపై పార్లమెంట్‌లో చర్చ..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు ఉన్నాయి. అందుకే ప్రభుత్వం వందేమాతరంపై చర్చ కోరుకుంటోంది. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఈ చర్చను చేపట్టారు” అని ఆరోపించారు.

వందేమాతరం భారత ప్రజల్లో మమేకమై ఉందని, ఇది మన జాతీయ గీతమని ఆమె అన్నారు. ప్రజలు వర్తమానం, భవిష్యత్తును వదిలి గతంలోకి తొంగి చూడాలని ప్రభుత్వం కోరుకుంటోందని అన్నారు. ఈ దేశంలో ప్రజలెవరూ సంతోషంగా లేరని, వారిని ఎన్నో సమస్యలు వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వం వాటిని పరిష్కరించే దిశగా చర్చ జరపడం లేదని అన్నారు. అధికార పార్టీ సభ్యులు ఎప్పుడూ నెహ్రూ గురించి మాట్లాడుతున్నారని, కాబట్టి ఒక పని చేద్దామని ప్రియాంక గాంధీ అన్నారు. అందుకోసం సమయం కేటాయించుకుందామని, నెహ్రూ గురించి మాట్లాడాలనుకున్న అంశాలన్నీ ఓ జాబితాగా తయారుచేద్దామని, వాటిపై చర్చిద్దామని సూచించారు. ఇక ఆ అధ్యాయాన్ని అక్కడితో ముగించుకుందామని వ్యాఖ్యానించారు. వందేమాతరం గురించి చర్చిస్తున్నట్లుగానే నెహ్రూ గురించి కూడా చర్చిద్దామని సూచించారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు
# సుప్రీంకోర్టు నోటీసులు

**- వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ పిటిషన్**
**- పిటిషన్ దాఖలు చేసిన కే. శంకర్ అనే వ్యక్తి**
**- సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణ**

బెంగళూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:
కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె. శంకర అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా, శంకర పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది.

# ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025’...

**- మొదటిరోజు రూ.1.88 లక్షల కోట్ల ఒప్పందాలు**
**- డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులు**
**- డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్ల పెట్టుబడులు**
**- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్ల పెట్టుబడులు**

హైదరాబాద్- సూర్య వాస్తవం, డిసెంబర్ 08
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025’ మొదటి రోజున భారీగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయి. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, ఫ్యూచర్ సిటీలో జరిగిన ఈ సదస్సులో వివిధ కంపెనీలతో రూ.1.88 లక్షల కోట్ల మేర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో ఆయా కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్లు, గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.27 వేల కోట్లు, పునరుత్పాదక రంగంలో రూ.39,700 కోట్లు, ఏరోస్పోస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్లు, ఏవియేషన్ రంగంలో జీఎంఆర్ గ్రూపుతో రూ.15 వేల కోట్లు, తయారీ రంగంలో రూ.13,500 కోట్లు, ఉక్కు రంగంలో రూ.7 వేల కోట్లు, టెక్స్‌టైల్స్ రంగంలో రూ.4 వేల కోట్ల మేర ఒప్పందాలు కుదిరినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# జాతీయ సగటును మించిన ఏపీ జీఎస్‌డీపీ...

(మొదటిపేజీ తరువాయి)

రూ.1,25,571 కోట్లుగా ఉండగా, పారిశ్రామిక రంగం జీవీఏ రూ.86,456 కోట్లు, సేవల రంగం జీవీఏ రూ.1,60,075 కోట్లుగా నమోదైంది. ముఖ్యంగా పారిశ్రామిక రంగం 2.78 శాతం నుంచి ఏకంగా 12.20 శాతానికి ఎగబాకి జాతీయ సగటును అధిగమించడం విశేషం. వ్యవసాయ రంగంలో 11.43 శాతం వృద్ధిరేటు సాధించగా, అందులో మత్స్య, ఆక్వాకల్చర్ రంగాల్లో రికార్డు స్థాయిలో 26.27 శాతం వృద్ధి కనిపించింది. వరి దిగుబడి గతంతో పోలిస్తే 23.95 శాతం పెరిగి 3.64 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. అరటి దిగుబడిలో అనూహ్యంగా 151.2 శాతం వృద్ధితో 37.31 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. మత్స్య, రొయ్యల దిగుబడి కూడా వరుసగా 17.30, 27.09 శాతం పెరిగింది.
పారిశ్రామిక రంగంలో మైనింగ్ 18.43 శాతం, తయారీ రంగం 11.66 శాతం, నిర్మాణ రంగం 11.81 శాతం వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ ఉత్పత్తి 19.12 శాతం పెరిగి 26,837 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. సేవల రంగంలో రియల్ ఎస్టేట్ 14.31 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, ఆతిథ్య రంగం 8.50 శాతం, రవాణా రంగం 5.99 శాతం వృద్ధిని సాధించాయి. ఈ త్రైమాసికంలోనే జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో రవాణా జరగగా, 14.98 లక్షల మంది విమాన ప్రయాణాలు చేశారు.

**గత ఐదేళ్ల పాలనతో పోలిక**

ఈ సందర్భంగా 2014-19 మధ్య టీడీపీ పాలన, 2019-24 మధ్య గత ప్రభుత్వ పాలనలో నమోదైన వృద్ధిరేటును చంద్రబాబు పోల్చిచూపారు. 2014-19 మధ్య జీఎస్‌డీపీ వృద్ధి 13.49 శాతంగా ఉంటే, 2019-24 మధ్య అది 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రం సుమారు రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీని నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే వృద్ధి కొనసాగి ఉంటే రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేదని విశ్లేషించారు. తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించిందని, 2018-19లో రూ.1,54,031గా ఉన్న తలసరి ఆదాయం 2023-24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగిందని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే దానిని రూ.2,66,240కి పెంచగలిగామని తెలిపారు. ఇది ప్రస్తుత జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324 కంటే ఎక్కువని గుర్తుచేశారు.

**భవిష్యత్ లక్ష్యాలు.. స్వర్ణాంధ్ర-2047**

ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలోనే రూ.7,58,270 కోట్ల జీఎస్‌డీపీ సాధించామని, వార్షిక లక్ష్యంలో ఇది 41 శాతమని చంద్రబాబు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ.18,65,704 కోట్ల జీఎస్‌డీపీతో 17.11 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. 2014-19 మధ్య సాధించిన 13.49 శాతం వృద్ధిరేటును కొనసాగించగలిగితే స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.292 లక్షల కోట్లకు, తలసరి ఆదాయం రూ.49 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. సుస్థిర ప్రగతితో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

# శబాష్ సీఐ సార్....!

**- మానవత్వం చాటుకున్న సీఐ రాజేంద్రనాథ్ యాదవ్**
**- అనారోగ్య కారణాలతో ఓ మహిళ చనిపోతే.....**
**కన్న కొడుకులై నిలిచిన అనంతపురం మూడవ పట్టణ పోలీసులు**




**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 8:**
మానవత్వం అనే మాట కరువై పోతున్న కాలంలో అక్కడక్కడ దాన్ని గుర్తు చేసే సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా అనంతపురం పట్టణంలోని స్థానిక మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి సంఘటన ఒకటి జరిగింది....శాంతిభద్రతల పర్యవేక్షణ లో కఠినత్వం కాదు మానవత్వం కూడా ఉంది అని కొందరు పోలీసులు చాటుతున్నారు. నేరగాళ్లతో ఎంత కఠినంగా ఉంటాము చలించే సందర్భంలో మానవత్వం చాటుకుంటున్నారు పోలీసులు. అసలు వివరాల్లోకి వెళితే...... శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలానికి చెందిన వెంకటలక్ష్మి (47) ఎన్నో రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో జీవన పోరాటం చేస్తున్నారు. పేదరికం మధ్య ఆమెకు ఒకే ఆధారయి బెంగళూరులో కూలీ పనులు చేసి తల్లిని నిలబెట్టాలనే తపనతో బ్రతికే ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు అమ్మకు మెరుగైన చికిత్స దొరకాలని ఆశిస్తూ



అనంతపురానికి తీసుకువచ్చాడు.చికిత్స పూర్తయి, తమ స్వగ్రామమైన లేపాక్షికి తిరిగి వెళ్లేందుకుగా నిన్న రైల్వే స్టేషన్‌లో ఎదురుచూస్తున్న సమయంలో, దురదృష్టవశాత్తూ వెంకటలక్ష్మి ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించి ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తల్లిని కోల్పోయిన బాధతో విలవిలలాడుతున్న కుమారుడు మద్యం సేవించిన స్థితిలో ఉండటంతో ఏం చేయాలో తెలియక పూర్తిగా నిస్సహాయ స్థితిలో ఉండిపోయాడు. దిక్కుతోచని పరిస్థితిలో అతని ఆశ్రయం %ణఋశ్రీ% 100 మాత్రమేనని భావించా కాల్ చేశాడు.అతని మనోవేదనను అర్థం చేసుకున్న అనంతపురం త్రీ టౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అర్ధరాత్రి ఒకటిగంట సమయంలోనే రైల్వే స్టేషన్‌కు వచ్చి కేవలం విధి కాదుమానవత్వం, కన్న కొడుకులు లాగా ప్రేమతో ముందుకొచ్చారు. తల్లిని కోల్పోయిన కుమారుడిని ఆదరించి ధైర్యం చెప్పి, పరిస్థితిని స్వయంగా తమ భుజాలపై తీసుకున్నారు.పోలీసులు మానవీయ స్పందనలో అంబులెన్స్‌ను స్వయంగా ఏర్పాటు చేసి, కుటుంబ సభ్యుల్లా ముందడుగు వేశారు. వెంకటలక్ష్మి మృతదేహాన్ని ఆమె స్వగ్రామానికి గౌరవపూర్వకంగా పంపించారు. ఆ క్షణంలో ఆ కుటుంబానికి నిజమైన బంధువులు ఎవరో అంటే పోలీసులే.తల్లిని కోల్పోయి కన్నీరు మున్నీరు అయ్యిన కుమారులు, బంధువులు హృదయపూర్వకంగా స్పందిస్తూ“మా కష్ట సమయంలో మా కుటుంబంలా, కన్న కొడుకుల్లా నిలిచిన పోలీసులకు ఎప్పటికీ రుణపడి ఉంటాం ” అని భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు....

## వేద పారాయణదార్ పోస్టుల
# తుది ఫలితాల్లో అక్రమాలకు ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)

“స్లీపర్ సెల్స్”లా గోవింద రాజన్ వర్గం పనిచేస్తోందని వైకాపా బాధిత పండిత వర్గం ఆరపిస్తోంది. ఇటీవల మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి కూడా గతంలో టీటీడీ మొత్తం తన ఆధీనంలో ఉన్నట్లు పేర్కొనడం, ప్రస్తుతం పండితుల ఆరోపణలకు బలం చేకూరుతోంది. ధర్మారెడ్డికి అత్యంత సన్నిహితులైన హైయర్ వేదిక్ స్టడీస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దువ్వూరి ఫణి యాజులు, గోవింద రాజన్, విభీషణ శర్మల తీరుతో సంస్థ ప్రయోజనాలను తమిళనాడు వారికి మళ్లించే ప్రయత్నం జరుగుతోందన్నది వీరి ప్రధాన ఆరోపణ. ఇటీవల జరిగిన వేద పారాయణదార్ ఇంటర్వ్యూల్లో తిరుపతి చుట్టుపక్కల తిరుమల ధర్మగిరి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, వేద విశ్వవిద్యాలయంలో.. అనేకమంది వేద పండితులు ఉన్నప్పటికీ.. వారిని కాదని, గోవిందరాజన్ సూచన మేరకు ఫణి యాజులు తమిళనాడులోని చెన్నై, చిదంబరం తదితర ప్రాంతాల నుంచి ఎగ్జామినర్లను పిలిపించినట్లు వారీ ద్వారానే ఇంటర్వ్యూలు పూర్తి చేసినట్లు తెలుగు ప్రాంత బ్రాహ్మణులు ఆరోపిస్తున్నారు.

**నకిలీ మార్కుల జాబితా సృష్టించే సాహసం!**

వేద పారాయణదార్ ఉద్యోగాల్లో తుది ఫలితాలు అన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు వైసిపి బ్యాచ్ ప్లాన్ ఏ,బీ,సీ అమలుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందుకోసం ఆదివారం సాయంత్రం నగరంలోని లీలామహల్ కూడలి సమీపంలో ఉన్న ఓ అంతరాష్ట్ర పండితుడి ఇంట్లో వైసీపీ బ్యాచ్ సమావేశం కావడం గమనార్హం. అవసరమైతే నకిలీ మార్కుల జాబితాలు సృష్టించి తమిళనాడు నుంచి వచ్చిన ఎగ్జామినర్లతో సంతకాలు చేయించుకోవాలన్న సాహసానికి సైతం ఒడిగట్టేందుకు ఈ బ్యాచ్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. “తుది ఫలితాలన్నీ మనం అనుకున్నట్లు వస్తాయి. ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. హైయర్ వేదిక్ స్టడీస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా యాజులు కానీ, విభీషణశర్మ గాని ఉంటారు. అన్ని వ్యవహారాలు వారు చూసుకుంటారు. మన వాళ్లకు ఎలాంటి ఆవేదన అవసరం లేదు”. ఇదీ.. ఆదివారం నాటి సాయంత్రం సమావేశ సారాంశం.

**వాట్సాప్ మెసేజ్‌తో బట్టబయలు**

ఆదివారం నాటి సమావేశంలో జరిగిన చర్చ సారాంశాన్ని.. అంతర్ రాష్ట్రానికి చెందిన ఓ పండితుడు అత్యుత్సాహంతో తమిళ భాషలో మెసేజ్ రూపంలో వాట్సాప్ ద్వారా తమవారికి పంపించాడు. ఈ విషయం వైసిపి బ్యాచ్ కు తెలిసి వెంటనే వాట్సాప్ మెసేజ్ డిలీట్ చేయించినప్పటికీ.., తమిళ భాషపై ప్రావీణ్యం ఉన్న ఓ తెలుగు పండితుడి కంట అప్పటికే పడిపోయింది. దీంతో వైకాపా బాధిత తెలుగు బ్రాహ్మణ వర్గం మరోసారి బెంబేలెత్తిపోయి టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళేందుకు సమాయత్తమవుతున్నారు.

## పైపులైన్లు లీకేజ్ కాకుండా చూడాలి

**- భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలించిన పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు**



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** పులివెందుల పొరపాలక కమిషనర్ డి.రాముడు సోమవారం బాకరాపురం నందలి అక్షయ డాబా వద్ద జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించారు. భవిష్యత్ నందు ఇబ్బందులు తలెత్త కుండా పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.అలాగే ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ పైపుల జాయింట్లు సరిగ్గా బిగించబడాలి, లేకపోతే లీకేజీలు సమస్యలను సృష్టిస్తాయని, సరైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకపోతే మానవ వ్యర్థాల తొలగింపు కష్టమవుతుందని పలు సూచనలు సలహాలు అందిస్తూ పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మురుగుతో ప్రజలు పరేషాన్

**- మురుగును నివారించాలి : స్థానికులు ఆవేదన**



**తొండూరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 08 :** మురుగు నీరు ఇంటి ముందు నిల్వ ఉండటంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. దుర్గంధంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇంటికి ఆనుకొని మురుగు కుంట ఉంటే ఎలా భరించగలమని మండల పరిధిలోని గోటూరు పంచాయితీ చెన్నంపల్లె గ్రామంలో సిసి రోడ్డుపై మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయత్రం అయితే అక్కడి నుంచి వచ్చే దుర్వాసన వస్తుంది. దుర్గంధం వెదజల్లుతూ దోమల బెడద తీవ్రంగా ఉండటంతో ఇంటి ముందు మురుగు ప్రజలు వర్షాకాలం కావడంతో విషజ్వరాలు విజ్రుంభిస్తాయని భయాందోళన చెందుతున్నారు. ఇంటి ముందు మురుగు నీరు నిల్చుని ఉంటుందని,అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగు సమస్య గత కొన్ని సంవత్సరాలుగా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నార్ను డ్రైనేజీ పనులు చేయకపోవడంతో ఎవరికి మురుగు సమస్య పరిష్కారం అర్థం కావడంలేదని స్థానికులు వాపోతున్నారు.

## తిరుమలకు మహా పాదయాత్ర

**-గోవింద నామస్మరణతో పాదయాత్ర భక్తులు**



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** పులివెందుల పట్టానానికి చెందిన అమ్మవారి శాల వీధి బంగారు వ్యాపారస్తులు పూజారి నవీన్ ఆధ్వర్యం లో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి తిరుమలకు మహా పాదయాత్రగా బయలుదేరారు. గోవింద నామస్మరణలతో పాదయాత్ర భక్తులు చేపట్టారు. దాదాపు 30 మంది పైగా ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర పులివెందుల, వేంపల్లి, గండి మీదుగా రాయచోటి, పీలేరు, భాకరాపేట నుండి శ్రీనివాస మంగాపురానికి 5వ రోజు చేరుకొని శ్రీవారి మెట్లు దారిన తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు. దారి పొడవున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని సేవా కార్యక్రమాలను నిర్వాహకుడు నవీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తిరుమల పాదయాత్ర ఒక సంకల్పం లాంటిదని, ప్రతి సంవత్సరం తిరుమల పాదయాత్రగా వెళ్లడం వెంకటేశ్వర స్వామి అనుగ్రహించిన వరముగా భావించి భక్తిశ్రద్ధలతో తిరుమల పాదయాత్ర చేయడం జరుగుతుందని, తెలిపారు. వాటిలో భాగంగా వేంపల్లి దగ్గర తిరుమలకు నడక మార్గంలో వెళుతున్న భక్తుల్ని ఏఐఎస్ఏ కడప జిల్లా కో కన్వీనర్ అయిన దినేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు.

## శ్రీ ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** సింహాద్రిపురం మండలం అగ్రహారం సమీపంలో వెలసిన శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం స్వామి వారికి విశేష పూజలు పంచామృత అభిషేక, బిల్వార్చన, మృత్యుంజయ హోమం,ప్రత్యేక పూజలు ఆలయప్రధాన అర్చకులు మధుసూదనశర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా పరమశివుడు ప్రత్యేక కాలంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా ఆల నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సోమవారం పరమేశ్వరునికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**- 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి**
**- అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్**




**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 08 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయాశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 498 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ అర్జీలను వేగ్వంతంగా పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధి కారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలస్వతం ఉండరాదన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచుకుండా బియాండ్ ఎస్ఎల్ఏలను పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు మానిటర్ చేస్తూ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**21న పల్స్ పోలియో కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి**

ఈనెల 21న వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2,84,774 మంది చిన్నారులు (0-5 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,785 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 5,247 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. బూత్ యాక్టివిటీని డిసెంబర్ 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మిగిలి పోయిన వారికి హౌస్ టు హౌస్ యాక్టివిటీని 22వ తేదీ, 22వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ ఐఇసి కార్యక్రమాలను చేయించాలని, చిన్నారులు ఎవరు మిస్ కాకూడదని, అందరికీ పోలియో చుక్కలు వేయించాల న్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై స్థానిక నాయకులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని, ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలన్నారు. వివో సమావేశాల్లో పల్స్ పోలియో కార్యక్రమం గురించి తెలియజేసి, ఈ కార్యక్రమానికి వారి సహకారం అందించాలని డిఆర్డిఏ పిడికి సూచించారు. పాఠశాలల్లో పల్స్ పోలియో గురించి అవగాహన కల్పించాలని డిఈఓని ఆదేశించారు. ఈ విషయమై స్వచ్ఛంద సంస్థలకు కూడా అవగాహన కల్పించాలని, వీఆర్వోల ద్వారా గ్రామాల్లో టాంటాంలు వేయించాలని ఆర్డీవోలు, తహసీల్దారులకు సూచించారు. ఎంపీడీవోలు కూడా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ కోసం అవసరమైన సహకారాన్ని అందించాలన్నారు. 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద అనాథ పిల్లలకు హెల్త్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీ చల్లా లలిత, హౌసింగ్ పీడీ శైలజ, సమగ్ర శిక్ష పీడీ శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, సివిల్ సప్లయ్ డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులకు జగన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**- టీటీడీ కళ్యాణ మండపాలను త్వరితగతిన పూర్తి చేస్తాం**
**- పరకామణి కేసు పరాకాష్టకు చేరుకుంది**
**- జగన్ రెడ్డి చిన్న దొంగతనం అనడం బాధాకరం**
**- టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్**



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** పులివెందుల నియోజకవర్గంలోని టీటీడీ కల్యాణ మండపాలను పరిశీలించేందుకు బీజేపీ నేత, టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి సోమవారం పులివెందులకు చేరుకున్నారు. పులి వెందులకు చేరుకున్న ఆయనను టీటీడీ కల్యాణ మండపం వద్ద కూటమి నాయకులు రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి, ?తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి , పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సాయి కృష్ణా రెడ్డి, లో ఘన స్వాగతం పలికారు. అనంతమైన కూటమినాయకులతో కలసి కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టీటీడీ కల్యాణ మండపాలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 274 కళ్యాణ మండపాలు ఉన్నాయి అన్నారు. అందులో కొన్ని శిలావస్థకు చేరు కున్నాయి అన్నారు. పులివెందుల నియోజకవర్గం లో ఆరు టిటిడి కళ్యాణ మండపాలు ఉన్నాయన్నారు.ఇప్పటికే టీటీడీ కల్యాణ మండపాలు 80శాతం పూర్తి అయ్యాయని ఆయన అన్నారు. మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు .దీనివల్ల సామాన్య, మధ్యతరగతి వారు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలు వెచ్చించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ?పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు జరుపుకునే అవకాశం కల్పించడానికి , హిందూ ధర్మ ప్రచారానికి ఈ మండపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిలిచి పోయిన పనులను వెంటనే పూర్తి చేయించి భక్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. పరకామణి కేసు పరాకాష్టకు చేరుకుందన్నారు. దొంగతనం చేసిన వారిని జగన్మోహన్ రెడ్డి వెనకేసుకొరావడం చాలా బాధా కరమన్నారు. చిన్న దొంగతనమే కదా అనడం దేనికి సంకేతం అన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. సిసి ఫుటేజ్ లు ఎక్కడ వెళ్లాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, నవీన్, ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉప్పలపాటి భాస్కర్ దుస్తుల వితరణ

**- దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు**
**- మానవతా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** మెదడు మినహా మరి ఏ ఇతర అవయవం పనిచేయని, ప్రఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్, అంతరిక్షంలోని కృష్ణ బిలాలపై పరిశోధనచేసి, భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నారని, అవయవాలు ముఖ్యం కాదు, అచంచలమైన ఆత్మవిశ్వాసం, అంకితభావంతో కూడిన వజ్రసంకల్పం, అద్వితీయమైన మనో ధైర్యం విజయ తీరాలను చేరుస్తుందనే విషయాన్ని నేటి దివ్యంగులు గ్రహించి, విశ్వవిజేతలైన భారత మహిళా అంధుల క్రికెట్ జట్టును ఆదర్శంగా తీసుకుని, అవకాశాలను వినియోగించుకుని అద్భుతాలు సృష్టించాలని మానవత సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాల సందర్భంగా పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు సంఘమిత్ర సిరాజుద్దీన్ శిష్యుడు, బుక్స్ డిస్ట్రిబ్యూటర్ ఉప్పలపాటి విజయభాస్కర్, మానవతా సంస్థ అధ్యక్షులు తదితరులు అంధుల లిపి ప్రదాత లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. అనంతరం ఉప్పలపాటి భాస్కర్ సమకూర్చిన దుస్తులను 25 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత ఉప్పలపాటి విజయభాస్కర్ మాట్లాడుతూ, తనగురువు సంఘమిత్ర సిరాజుద్దీన్ ప్రోత్సాహంతో తాను, గత రెండుదశాబ్దాలుగా కడప జిల్లాలో పలు సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు, అవయవాలులేని దివ్యాంగులకు సేవచేయడం ఆదైవసేవతో సమానమని, గతంలో కడపజిల్లా ఎస్పీగా పనిచేసి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర డిజిపిగా పనిచేస్తున్న వీసీ.సజ్జనార్ స్ఫూర్తితో, భవిష్యత్తులో పులివెందుల వికలాంగుల శిక్షణ కేంద్రానికి తనవంతు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసి దివ్యాంగ యువతకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు .

ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మానవతాసంస్థ పులివెందుల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సంఘమిత్ర సిరాజుద్దీన్ కుమారుడు గోల్డ్ స్మిత్ షేక్ మహమ్మద్ రఫీ, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



### గుంతకల్ ఎమ్మెల్యేని కలిసిన

## గుడిపాడు వాల్మీకి సోదరులు



**ప్యాపిలి -సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** ప్యాపిలి మండలం గుడిపాడు వాల్మీకి సోదరులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంని ఆయన స్వగృహం ఆలూరు పట్టణంలో నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన వాల్మీకి పెద్దలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వాల్మీకి పెద్దలు మాట్లాడుతూ మా గ్రామం గుడిపాడు నందు వాల్మీకి విగ్రహం పెట్టాలని నిశ్చయించినాము కావున తమరు మా మీద దయవుంచి వాల్మీకి విగ్రహం ఇప్పించాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తప్పకుండా వాల్మీకి విగ్రహానికి నేనే స్వయంగా సొంతనిధులతో ఇప్పిస్తానని మాట ఇచ్చారు మాట ఇవ్వడమే కాకుండా విగ్రహాలు తయారు చేసే సదరు వ్యక్తులకు ఫోన్ ద్వారా మాట్లాడి వీలైనంత త్వరగా విగ్రహం తయారు చేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో గుడిపాడు గ్రామ వాల్మీకి కుల పెద్దలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ మెడికల్ కాలేజీల

## ప్రైవేటీకరణ ఆపాలి

**- ఆపకపోతే రాష్ట్ర వ్యాపితంగా ఆదోళనలు చేపడతాం**



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన హక్కులను నిర్దాక్షిణ్యంగా ఉల్లంఘిస్తూ, రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే చర్యలకు కూటమి ప్రభుత్వం తెరతీసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం . ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రజా వైద్య వనరులను కార్పొరేట్‌లకు అప్పగించడం అనేది ప్రజా ఆరోగ్యాన్ని రాబందులకు అప్పగించిన్నట్లే అన్నారు. ఈ అన్యాయ నిర్ణయానికి వ్యతిరేకంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో పులివెందుల మెడికల్ కాలేజీ ఎదుట నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు బి. నారాయణ లు మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడి ఉన్నారు మెడికల్ విద్యను ప్రైవేటు వ్యాపారంగా మార్చే ప్రయత్నం సామాన్యుల భవిష్యత్తును పూర్తిగా దెబ్బతీస్తుంది అన్నారు. ఇది ప్రభుత్వ వైద్య విద్యా చదవాలనునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం చేయడమే అన్నారు. ఇది అభివృద్ధి పేరుతో వెనుకబడిన ప్రాంతాల పట్ల మరో భారీ అన్యాయం. కూటమి ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని తెలియ జేసారు. విద్య, వైద్యంఇవి హక్కులు, వ్యాపారం కాదు. వీటిని ప్రైవేటీకరించే అధికారాన్ని రాజ్యాంగం ఎవ్వరికీ ఇవ్వలేదన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఒక ప్రత్యేక వర్గం అంబానీ. అదానీల ప్రయోజనాలకు వాడుకునే పాలనను ఇక సహించేది లేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తూ, ప్రజా హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా తుఫాను లాంటి పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు . ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు కేసీ సుబ్బరాయుడు జిల్లా నాయకులు సగిలి రాజేంద్ర , మల్లేల జగదీష్, జాల జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో

## 100 శాతం రాయితీ కల్పించాలి

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు నూరు శాతం రాయితీ కల్పించాలని అన్నమయ్య జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వెంకటరామరాజు పేర్కొన్నారు. సోమవారం విజయవాడ లోని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు బస్సుల్లో ప్రస్తుతం 50శాతం ఉన్న రాయితీని 100 శాతానికి పెంచాలని ప్రభుత్వం దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టి జీవనోపాధి కోసం ప్రభుత్వం చేయూత నివాళులన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని ఆయన అన్నారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి అన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రంగడు విజయనగరం జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ చిత్తూరు జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మధు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కడప జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి గంగరాజు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### టైలింగ్ పాండ్ వద్ద

# కేకే కొట్టాల గ్రామస్తుల ఆందోళన

**- యురేనియం టైలింగ్ పాండ్ వల్ల తీవ్ర ఇబ్బందులు**

**వేముల- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** వేముల మండలంలోని యురేనియం ప్రాజెక్టుకు సంబంధించిన టైలింగ్ పాండ్ వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి ఆరోపించారు. సోమవారం టైలింగ్ పాండ్ వద్ద ఆందోళన చేస్తున్న కేకే కొట్టాల గ్రామస్థులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ యురేనియం ప్రాజెక్టుకు సంబంధించిన టెయిలింగ్ పాండ్ వల్ల 2018 నుంచి తీవ్ర సమస్యలు ఎదు ర్కొంటున్న కేకే కొట్టాల గ్రామస్తుల సమస్యలపై పరిష్కారం చూపకుండా టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు యురే నియం అధికారులు సోమవారం సన్నాహాలు చేస్తూన్నారు అనే సమాచారంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టైలింగ్ పాండ్ వద్ద టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ,పేర్ల శేషారెడ్డి ,మబ్బుచింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేకే కొట్టాల గ్రామస్తుల సమస్యలు పరిష్కరించిన తరువాత పాండ్ ఎత్తు పనులు ప్రారంభించాలని నిరసన చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ టెయిలింగ్ పాండ్ వద్దకు చేరుకొని నాయకులతోను, కేకే కొట్టాల గ్రామస్తులతో చర్చిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరగకుండా ఆర్కే వ్యాలీ సిఐ ఉలసయ్య, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యురేనియం అధికారులు గ్రామస్తులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.








కేకే కొట్టాల గ్రామస్తులతో కలిసి టెయిలింగ్ పాండ్ వద్ద

### సహకార సంఘ ఉద్యోగుల

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** సహకార సంఘం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు సి.వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక జేఏసీ పిలుపు మేరకు సోమవారం లక్కిరెడ్డిపల్లి డిసిసి బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ను వెంటనే అమలుపరిచి 2019 నుంచి 2024 వరకు పెండింగ్లో ఉన్న వేతనాలను సవరణ చేసి అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. 2019 తర్వాత ఉద్యోగంలో చేరిన వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రతి ఉద్యోగికి ఐదు లక్షలు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ప్రతాపరెడ్డి కేజిఎఫ్ రాజేంద్రనాథ్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

### పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై

## వైసీపీ కమిటీల సమావేశాలు

**- పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్ రెడ్డి**





**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెలమవారి పల్లెలో సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన, ఛైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, వెలమవారిపల్లె నాయకులు రమేష్ నాయుడు ల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తూ, పార్టీని బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని తెలియపరచి, స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి విజయం సాధించే విధంగా కృషి చేయాలని వార్డు ప్రజలకు సూచిస్తూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలు విషయాలను సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నూరు భాష సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, చంద్రమౌళి, గ్రామ పెద్ద శేఖర్ నాయుడు ఫోటో స్టూడియో నాగేంద్ర మోహన్ తెల్లవారి బల్ల వైసిపి మహిళా కార్యకర్తలు తెలవారిపల్లె వైసిపి కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న

## ఎన్ఎస్ఎస్ కార్యక్రమం




**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.విభాగము ఆధ్వర్యంలో జరుగుతున్న పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నల్లపురెడ్డిపల్లిలో ఐదో రోజు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డా.బి. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఎన్.శ్రీనివాసుల్ రెడ్డి సారథ్యంలో 50 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఎర్రబెల్లిలో నల్లపురెడ్డి పీ.హెచ్.సి.డా.బాలాజీ వారి సిబ్బంది సహకారంతో హెల్త్ క్యాంపులో ఆ ప్రాంత ప్రజలకు రక్త పరీక్షలు చేయించారు. ఆరోగ్య సూచనలు చేస్తూ అవసరమైన మందులను ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత సచివాలయ సిబ్బంది సహకారంతో విద్యార్థినులు వారి సచివాలయ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### వృషభలేశ్వర దేవస్థానం

## అభివృద్ధికి సహకరించండి



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం గండి నందు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గాలి భాను ప్రకాష్ రెడ్డి విచ్చేయగా వేంపల్లి నుండి వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పివి రమణ అభివృద్ధి పనులకు గాను వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పివి రమణ మాట్లాడుతూ వేంపల్లి ప్రాంత ప్రజలు పవిత్రమైన పాపాగ్ని నది ఒడ్డున వెలిసిన శ్రీ వృషభలేశ్వర దేవస్థానం గర్భగుడి పై భాగంలో రాజగోపురం లేదని అలాగే ప్రకారోత్సవం జరిగించాలని, గుడి పరిసర ప్రాంతాలలో ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని మొదలగు విషయాల గురించి దేవస్థానం చైర్మన్ పివి రమణనుకోరగా అతను సోమవారం నాడు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నెంబర్ గాలి భాను ప్రసాద్ రెడ్డికి ఈ విషయం గురించి ఒక అర్జీ ఇవ్వడం జరిగింది . అతను సత్తువరమే స్పందించి ఈ నెల 15 16 తారీకుల తిరుమల దేవస్థానానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వృషభలేశ్వర దేవస్థానం కమిటీ మెంబర్స్ కె రాజమ్మ,ఏ రామయ్య, వెంకటసుబ్బమ్మ, జ్యోతి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బిజెపి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ శశిభూషణ్ రెడ్డి, బిజెపి సభ్యురాలు సుష్మ, విజయమ్మ, అంజన్ కుమార్, గాలి హరినాథ్, మాజీ చైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వేంపల్లెలో టీడీపీకి పూర్వ వైభవం రాబోతున్నది

- వైసీపీ నుండి 500 మంది టీడీపీలో చేరిక
- పార్టీ కోసం పని చేసి కార్యకర్తకు సముచిత స్థానం
- పార్టీలో మైనార్టీలకు ప్రాధాన్యత స్థానం ఇస్తాం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా
- టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి



**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు లోనై టిడిపి పార్టీలోకి వలసలు రావడం చూస్తుంటే వేంపల్లెలో టిడిపికి పూర్వ వైభవం వస్తున్నదని పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు వేంపల్లెకు చెందిన వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోవడం జరిగింది. దీంతో పార్టీలోకి చేరిన వారందరికి టిడిపి పార్టీ కండువాలను బిటెక్ రవి వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పన ఏమండీ చేసిన కార్యకర్తలకు పదవులను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గతంలో వైసిపి నాయకులు అధికారంలో ఉన్న ఆహకారంతో దౌర్జన్యం చేసి పదవులు అన్ని వైసీపీ నేతలకే కట్ట పెట్టడం జరిగిందని చెప్పారు. 30 సంవత్సరాల నుండి కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు పొందేందుకు ఎదురు చూసినప్పటికి కళ నెరవేరలేదని చెప్పారు. ప్రస్తుతం టిడిపి పార్టీ కూడ అధికారంలో ఉందని కాబట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూడ జడ్పీటీసీ, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్, వార్డు మెంబర్ అన్ని టిడిపి ఖాతాలో వేసుకోవడం జరుగుతుందని చెప్పారు. పోలీసులు కూడ వాటికి సహకరించాలని తెలిపారు. పక్కీర్ పల్లె, మదీనాపురంలో రోడ్లు, డ్రెయినేజీ కాలువలు లేవని గౌస్ బాబా తన దృష్టికి తెచ్చారని చెప్పారు. పక్కీర్ పల్లెలో, మదీనాపురంలో డ్రైనేజీ కాలువలు నిర్మాణం కొరకు అధికారులతో ప్రణాళికలు వేసి ప్రజలకు సమస్యలు లేకుండా చేస్తామని చెప్పారు. 15 రోజుల్లోగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా పనులను పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. డిసెంబర్ లో మూడవ వారంలో పులివెందులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తారని ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఎన్ఎస్ఎస్ కాలువ నుండి కాలేటి వాగుకు నీరు తెప్పించి వేంపల్లెలోని పాపాఘ్ని నదికి నీరు విడుదల చేసి తాగునీటి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ చెప్పారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని చెప్పారు. వేంపల్లెలో ఉన్న పెడ్డింగ్ సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు పనులు కూడ త్వరితగతిన పూర్తి అవుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. వైసిపి ఆరాచకాలు ఇంకా నుండి చెల్లవని బిటెక్ చెప్పారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున టీడీపీ పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథ రెడ్డి మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు యాసిన్‌తో పాటు భారీ సంఖ్యలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్లబోయే హాజీలకు

# సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలి

### - ప్రతి హాజీకి ప్రభుత్వ సహకారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ విజయవాడ కార్యాలయంలో సోమవారం, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ షేక్ హసన్ బాషా సలహా సూచనల మేరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 5వ కమిటీ మీటింగ్ అత్యంత విజయవంతంగా నిర్వహించారు.ఈ సమా వేశంలో హజ్ కమిటీ డైరెక్టర్లు జనాబ్ మహబూబ్ బాషా, జనాబ్ మీరా సాహెబ్, జనాబ్ మీర్జా అబీద్ హుస్సేన్, జనాబ్ యన్. బాబా ఫక్రుద్దీన్, జనాబ్ పఠాన్ ఖాదర్ ఖాన్ , సాహెబా ఎస్. రేష్మా పర్వీన్, జనాబ్ షేక్ అబ్దుల్ హుస్సేన్, జనాబా సూరి మన్సూర్ అలీ, జనాబ్ సయ్యద్ షాజి సుల్తాన్ ముసవి, సాహెబా షేక్ జబీన్ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 హజ్ యాత్రకు వెళ్లబోయే హాజీల కోసం మరింత సౌకర్యవంతమైన ఏర్పాట్లు ఎలా చేయాలి, 2025 హజ్ సందర్భంగా హాజీలకు ఎదురైన అసౌకర్యాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు ఎలా తీసుకోవాలి, విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్‌ను మరింత అభివృద్ధి చేయడం, ప్రతి హాజీకి ప్రభుత్వ సహకారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. అలాగే విజయవాడ హజ్ హౌస్ స్థలం, భవన నిర్మాణం విషయంలో కూటమి ప్రభుత్వ సహకారాన్ని సాకారం చేసుకోవడంపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ మెంబెర్ మహబూబ్ భాషా కడప హజ్ హౌస్ పెండింగ్ పనులను వేగవంత చేయవలసిందిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లావల సిందిగా కమిటీ నందు ఛైర్మెన్ హాసన్ భాషాని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే జనాబ్ నసీర్ అహ్మద్ తమ విలువైన సమయాన్ని కేటాయించి, హజ్ సంబంధిత సమస్యలకు తగిన సూచనలు అందిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేమా రాజశేఖర్ రెడ్డి

- ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి



**కదిరి –సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** అఖిల భారత రెడ్డి సంఘం వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులుగా వేమా రాజశేఖర్ రెడ్డి ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి లు సోమవారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సత్యసాయి జిల్లా, కదిరి నియోజకవర్గమునకు చెందిన వేమా రాజ శేఖరరెడ్డిని వేమ రాజశేఖరరెడ్డిని నియామకం జరిగినట్లు తెలిపారు పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలుఅని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్పూర్తిగా ఆశిస్తున్నామని అన్నారు. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర

- ఆర్.ఎన్ దివాకర్ బాబు ఆధ్వర్యంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సభ్యులు



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** అనంతపురం జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్స్ అసో సియేషన్ అధ్యక్షుడిగా రవీంద్ర ను అనంతపురం పట్టణంలోని స్థానిక డ్రైవర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో రాష్ట్ర ఎన్నికల అధికారి , ప్రధాన కార్యదర్శి వి.పాపారావు, రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాస్ రావు, అనంతపురం ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ మరియు రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.ఎన్ దివాకర్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నిక అయినా విషయం విధితమే ఈ సందర్భంగా వారు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను దివాకర్ బాబు ఆధ్వర్యంలో గౌరవప్రదంగా కలిసి పుష్పగుచ్చం అందించి తమా గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ....జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక అయిన రవీంద్ర కు అయన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. డ్రైవర్స్ అసోసియేషన్ అభివృద్ధికీ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవరాజు, ప్రధాన కార్యదర్శి సి కె లక్ష్మన్న, కోశాధికారి ఆర్ఎం భాష, గౌరవ అధ్యక్షులు రాంగోపాల్, అసోసియేట్ అధ్యక్షుడు డేవిడ్,ప్రచురణ కార్యదర్శి ఆదినారాయణ, గౌస్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోడు ప్రభుత్వానికి పట్టలేదు

- ప్రధానమంత్రి పసల్ భీమా గడువు వచ్చే నెల 15 వరకు పెంచాలి



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** రైతుల గోడు ప్రభుత్వానికి పట్టలేదని, రబీ సీజన్‌కు చేసిన పంటలకు ప్రధానమంత్రి పసల్ భీమా గడువు పెంచాలని కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి పసలు భీమా డిసెంబర్ 15వ తేదీ లోపు రైతులు ప్రీమియం చెల్లించాలని జిల్లా వ్యవసాయ అధికారులు తెలియజేయడం జరిగిం దన్నారు. కానీ రైతులు ఆర్బీకే లకు వెళ్తే అక్కడ అధికారులు మాకు షోయింగ్ సర్టిఫికేట్ ఇచ్చేదానికి పై అధికారులు మాకు ఇంకా చెప్పడం లేదు అంటున్నారన్నారు. ఇంకా వారం రోజులు గడువు మాత్రమే ఉంది జిల్లాలో లక్షల్లో రైతులు అన్ని పంటలు వేశారు అన్నారు. వారం రోజుల్లో ఎలా సాధ్యమవుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తో రైతులు పడుతున్న కష్టాలను గుర్తించి జనవరి 15 వరకు గడువు పెంచే విధంగా చూడాలని ఆయన కోరారు.

## మాజీ వార్డు మెంబర్‌ను పరామర్శించిన సీనియర్ నాయకులు





**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు మెంబర్ కడప పార్లమెంట్ మైనరిటీ కార్యదర్శి కె.ఎస్.అల్లబకాష్ (బక్షు)ను సోమవారం స్వగృహంలో పరామర్శించిన మాజీ గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, జిల్లా తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి ఎద్దుల శేషారెడ్డి, నారాయణ రెడ్డి కలిసి ఆరోగ్య వివరాలను అడిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా

- పార్నపల్లి రోడ్డులో వెలుగులు లేని వీధిలైట్లు
- ఆరు దాటితే ఆందోళనలో ప్రజలు
- చీకటిలో మున్సిపల్ విద్యుత్ స్తంభాన్ని వాహనం ఢీకొట్టిన వైనం

**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** పులివెందుల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు నందు వీధిలైట్ల వెలుగులు లేక ఆరు దాటితే పాదచారులు ఆందోళనకు గురవుతుండగా, చీకటి కారణంగా వాహనాలు మున్సిపల్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన సంఘ టనలు చోటు చేసుకుంటున్నాయి. పులివెందులలోని పార్నపల్లి రోడ్డు నందు బి-మార్ట్ మొదలుకొని పార్నపల్లె రింగ్ రోడ్డు వరకు గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగక ప్రజలు మరియు పాదచారులు అనేక రకాలుగా ఇబ్బందులు పడడం జరుగుతుందని వీటి కారణంగానే ఇటీవల కాలంలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, రాత్రి పగలు తేడా లేకుండా అనేక వాహనాలు ప్రయా ణించే ఈ దారిలో వీధిలైట్లు వెలగకపోవడం విచిత్రమని అనేకసార్లు మున్సిపల్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన కనీసం మరమ్మత్తులు కూడా చేయలేని పరిస్థితి నెలకొన్నదని ఈ దారిలో వెలుగులు రావాలంటే ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని, దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకోక ముందే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు పాలకులను, అధికారులను ప్రాధేయ పడుతున్నారు.



# నీటి సమస్యను పరిష్కరించండి

## - కమీషనర్‌కు 11వ వార్డు ప్రజల వినతి



**గుత్తి – సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుపై మాలవాడలో ముఖ్యంగా నీటి సమస్యతో పాటు మౌలిక వసతులు కల్పిం చాలని కోరుతూ సోమవారం వార్డు ప్రజలు మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియాకి వినతి పత్రం అందజేశారు.వారు మా ట్లాడుతూ 2006వ సంవత్స రంలో సత్యసాయి వాటర్ పైప్ లైన్ వేయడం జరిగింది కానీ అ ప్పటినుంచి ఇప్పటివరకు ఆ పై పులానికి నీటి సరఫరా చేయ డం లేదు కావున పైపులైన్ ప నులను పూర్తి చేసి నీటి సరఫ రా చేయాలని,ట్యాంకర్లు కూ డా పైకి రాకపోవడం వల్ల ప్రజ లు నెల రోజులకు ఒకసారి నీ ళ్లు రావడంతో ఇబ్బందులు ప డుతున్నామని,ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పం దించి వెంటనే వార్డుకి నీటి స మస్య తీర్చాలని తెలిపారు. అంతేకాక పై మాల వీధిలో రోడ్లు,వీధిలైట్లు వంటి అనేక సమస్యలు కూడ ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున,చిన్న వెంకటేష్,ప రమేశ్,బేల్దారి చంద్ర,చింతల య్య,కే.రాజు, రంగా, నీలావ తి,లక్ష్మిదేవి,లాలమ్మ,కమల వార్డ్ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమి షనర్ జబ్బర్ మియా త్వరలో వార్డు సమస్యలను పరిష్కరిం చేలా కృషి చేస్తామని తెలిపారు.

# బిఎల్ఓలు బాధ్యతాయుతంగా పనిచేయాలి

## - ఎస్ఐఆర్-2002 మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష
## - ఓటర్ల మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
## - పులివెందుల ఆర్డీవో చిన్నయ్య





**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** బిఎల్‌వోలు ఓటర్ల మ్యాపింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డిఓ చిన్నయ్య హెచ్చరించారు. సోమ వారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలో 129 పులి వెందుల నియోజక వర్గం సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో చిన్నయ్య, తహసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రాముడులు బూతు స్థాయి అధికారులు సూపర్వైజర్లకు ఎస్.ఐ.ఆర్–2002 మ్యాపింగ్‌కు సంబంధించి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఓ లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. 2002 ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితా తో తాజా ఓటరు జాబితాను కంపేర్ చేసుకుని ఓటర్ల జాబితాపై కామన్ గా ఉన్న పేర్లు పక్కన పెట్టాలని అన్నారు. తదుపరి రోజులలో 2002 తర్వాత కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న ప్రతి ఓటరు వివరాలు క్షేత్రస్థాయిలో వెరిఫై చేయాల్సి ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధి, ప్రస్తుత పోలింగ్ కేంద్రాల పరిధి మ్యాచ్ చేసుకుంటూ ఓటరు జాబితా వెరిఫై చేయాలని, ఈ ప్రక్రియను కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్ అంటామని అన్నారు. 2002 లో జరిపిన ఎస్.ఐ.ఆర్ తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల మ్యాపింగ్ లో నిర్లక్ష్యం వహించిన బిఎల్ఓ లపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాపింగ్ 25 శాతం లోపు ఉన్న వాళ్లకు ఛార్జ్ మెమో లు ఇవ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఫర్నిచర్ పనిచేయని బిఎల్ఓలపై చర్యలు తప్ప ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకట్ రెడ్డి,ఆర్ఐ షేక్షావల్లి, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సంస్థాగత బలోపేత లక్ష్యంగా ముందుకెళ్లాలి

## - వైసీపీ గ్రామ అనుబంధాల కమిటీ సమావేశాలు



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 8 :** వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి , వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్.సి.పి గ్రామ అనుబంధ విభాగాల కమిటీ పర్యవేక్షణ సోమవారం పులి వెందుల మండలం కణం పల్లె గ్రామంలో వైకాపా కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోతం రెడ్డి, దశరథ నాయక్, నాయకుల, కార్యకర్తల సమక్షంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైసీపీ గ్రామ అనుబంధాల కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికలకు సన్నద్ధ మవడం, వివిధ కార్యక్రమాలపై చర్చించడం వంటి అంశాలపై జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలను కూడా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ చేసే తప్పులను

# ప్రశ్నిస్తే దాడులు చేయడం ఏంటి?

- రాయచోటిలో ప్రజాస్వామ్యంపై ముసుగు దొంగల దాడులు
- హింసకు అడ్డుకట్ట వేయాలి
- వైసీపీ వారిపై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాధ రెడ్డిలు






**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** అధికార పార్టీ తప్పులను ప్రశ్నించిన వారిపై దాడులా చేయడం ఏంటని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటిలో వైఎస్ఆర్ సీపీ వర్గీయులపై జరుగుతున్న దాడులపై సోమవారం రాయచోటి లోని ఎస్ పి కార్యాలయానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి లు వెళ్లి ఎస్ పి ధీరజ్ కునుబిల్లికి వినతి పత్రం సమర్పించి, పూర్తి విషయాలను వివరించారు. అనంతరం మీడియాతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం బీసీ నాయకుడు విజయభాస్కర్‌పై జరిగిన పాశవిక దాడి రాయచోటి పరిస్థితులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దాడి చేసి, తీవ్రమైన గాయాలతో పడిపోయిన మనిషి ఫోటోలు తీసుకుని పరారయిన నిందితుల చర్య దారుణమన్నారు.

**బీసీలనే టార్గెట్ చేసుకుని దాడులు**

ఇది ఒక వ్యక్తిపై దాడి కాదు.. ఇది ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేపడుతున్న రాజకీయ దాడుల పరంపర. ప్రజల్లో భయపెట్టే వాతావరణం సృష్టించడం లక్ష్యం. ఈ రీతిలో ఓ మనిషిని హింసించడం ఎంతవరకు న్యాయం?” అని ప్రశ్నించారు.తాజా ఘటనలపై జిల్లా ఎస్పీకి వివరంగా ఫిర్యాదు చేసినట్లుఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ నేత వండాడి వెంకటేశ్వర్ల ఇంటిపై దాడి,జడ్పిటిసి రమాదేవి,మాజీ ఎంపీపీ రెడ్డేయ్య ఇంటిపై దాడి జరిగిందని, అలాగే మైనారిటీ కౌన్సిలర్ల పై దాడులు జరిగాయన్నారు. తరచూ జరుగుతున్న హింసా ఘటనలకు ఇప్పటివరకు ఒకరు కూడా అరెస్టు కాకపోవడం విచారకరమని అన్నారు. వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు.

**ముసుగులు వేసుకుని దాడులు చేయడం కూటమి ప్రభుత్వానికి ఇదే రాజకీయమా?**

ముసుగుల విధానం ఏంటి? ముఖం దాచుకుని దాడులు చేయడం ఏమిటి? ఇలా బెదిరిస్తే మేము భయపడతామా?” అని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గొంతును అణగదొక్కడానికి బలప్రయోగం చేసుకోవడం ప్రజాస్వామ్య పరాభవమని అన్నారు.చట్టాన్ని నమ్ముతున్నాం కానీ నమ్మకం కోల్పోయే పరిస్థితి రాకూడదు ఎస్పీతో జరిగిన సమావేశంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టుగా తెలిపారు. సంయమనంతో ఉన్నాం... కానీ నమ్మకం కోల్పోయే పరిస్థితులు వస్తే మేమూస్పందించాల్సిందే” అని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ముసుగులు వేసుకుని దాడులు చేస్తున్న వారి బండారం బయటపడాలి. భవిష్యత్తులో ఎవ్వరైనా ఇలాంటి దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**దాడులు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హామీ ఇచ్చారు : ఆకేపాటి అమరనాధ రెడ్డి**

మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన వైఎస్ఆర్ సీపి రచ్చబండ కోటిసంతకాలు పూర్తయిన ప్రతులను ప్రతి నియోజక వర్గ కేంద్రంలో 10వ తేదీన జెండా ఊపి,జిల్లా కేంద్రానికి పంపడం జరుగుతుందని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం నుంచి 15 వ తేదీన విజయవాడ లోని వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన ప్రతులును 17 వ తేదీన గవర్నర్ కు వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ అందచేయడం జరుగుతుందన్నారు.రాయచోటి లో బిసి నాయకుడు విజయ భాస్కర్ పై జరిగిన దాడిని మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,తదితర నాయకులతో కలసి ఎస్ పికి పిర్యాదు చేశామని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పి హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, గాలివీడు మండల వైసిపి కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, వైఎస్ఆర్‌సీపీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,గాలివీడు మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, షబ్బీర్, గౌస్ ఖాన్, మహేష్ రెడ్డి, ఆల్తాఫ్, సుగవాసి శ్యామ్, మేధావుల ఫోరమ్ కన్వీనర్ జానం రవీంద్ర యాదవ్,అన్నా సలీం, జిఎండి ఇర్షాద్, కొత్తిమీర ప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి,వాసుదేవ రెడ్డి, ట్రేడ్ యూనియన్ చిన్న సంజీవయ్య, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, పేయల శివశంకర యాదవ్, మైనారిటీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవాజ్ క్రిష్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, జిల్లా మైనారిటీ కార్యదర్శి నియాజ్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు నరేష్ స్వామి, బీసీ యువజన నాయకుడు రమేష్, శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, సురేష్ రెడ్డి, గజేంద్రరెడ్డి, రాచపల్లె మహేశ్వర రెడ్డి,ఖలీల్, బార్ సిద్దారెడ్డి, అమీర్, జావీద్ మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహకార ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## - ధర్నాలో ఉద్యోగుల డిమాండ్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** సహకార శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమ వారం పట్ట ణంలోని కడప జిల్లా సహ కార కేంద్ర బ్యాంక్ ఎదుట ఉద్యోగులు ధర్నా కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు మా ట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు ఈనెల 6వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమాలు చెప్పటం ఉన్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం దారుణం అన్నారు. జీవో నెంబర్ 36 ను పూర్తిగా వెంటనే అమలు చేయాలని , డిఎల్ఎఫ్ ఏర్పాటు చేసి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. 2019, 2024 వేతన సవరణలు పెండింగ్లో ఉన్న కారణంగా వాటిని సవరించి మధ్యంతర భృతిని ఇవ్వాల న్నారు. 2019 తరువాత జాయిన్ అయిన వారిని రెగ్యలర్ చేయాలని కోరారు. గ్రాడ్యుటీ చట్టాన్ని చేసి చట్టప్రకారం చెల్లింపులు చేయాలి. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి. 5 ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమా కల్పించాలి. ఎవరైనా ఉద్యోగి సర్వీస్ లో ఉన్నపుడు మరణించిన పుడు 20 లక్షలు భీమా విధానం కల్పించి కుటుంబానికి భరోసా కల్పించాలన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించని పక్షంలో ఈ నెల 16న జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు 29న చలో విజయవాడ కార్యక్రమం ఉంటుంద న్నారు. జనవరి 5 నుంచి అన్ని జిల్లాల ఉద్యోగుల ఆందోళనలు పూర్తయ్య వరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. జిల్లాల నిరాహార రిలే నిరాహార దీక్షలు పూర్తయినంత అనంతరం ఆమరణ నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రాయచోటి బ్రాంచ్ పరిధిలోని సంఘాల సిబ్బంది, సుండు పల్లి తిమ్మసముద్రం ఫ్యాక్స్ సంఘం సిబ్బందిలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ ప్యాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యులు సాబ్ జాన్, అన్నమయ్య జిల్లా కన్వీనర్ జాఫర్ వలి, సంఘ సిబ్బంది వీర శేఖర్ రాజు, రాఘవేందర్ రెడ్డి,సాయి, వీరభద్ర స్వామి, నరేష్, అన్సర్, హరినాథ్, ఇందాద్, రవికుమార్, భూపాల్, మురుగన్ రాజు, చంద్రశేఖర్, సాయి ,జేడీ లక్ష్మీనారాయణ, నాగముని శ్రీరాములు, శ్రీను, వెంకట రమణ, నరసింహులు, మదన వేణి, తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కు బ్రాంచ్ మేనేజర్ అయిన గంగాధర్, సూపెర్వైసర్ ప్రదీప్ రెడ్డి తమ సంఘీభావం తెలుపారు.

# 20 ఏళ్ల తర్వాత వాసవి మాల ధారణ

## - ఆర్యవైశ్య యువజన సంఘం శుభారంభం



**పామిడి– సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** పామిడి పట్టణంలో గత ఇరవై సంవత్సరాలుగా కనిపించని వాసవి మాల ధారణ సంప్రదాయాన్ని అమ్మవారి శాలలో సోమవారం మళ్లీ పునరుద్ధరించారు. కొత్తగా ఏర్పాటైన ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో యువకులు, మహిళలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మాలలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ“మన ఆర్యవైశ్య కులదైవమైన వాసవి అమ్మవారి మాల ధరించడం మా సమాజ ఐక్యతకు సంకేతం. పూర్వం నుంచి ఉన్న ఆచారాన్ని మళ్లీ ప్రారంభించడం మా అదృష్టం. పామిడి పట్టణంలో మళ్లీ భక్తి పూర్వక వాతావరణం నెలకొన్నందుకు ఎంతో ఆనందంగా ఉంది” అని తెలిపారు.అనేక కుటుంబాలు పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని వాసవి అమ్మవారిని పూజిస్తూ, మాలలు ధరించటం ద్వారా సంప్రదాయానికి మరల ప్రాధాన్యం తీసుకువచ్చారు. స్థానికులు ఆర్యవైశ్య యువజన సంఘం ఈ మంచి సంప్రదాయాన్ని మళ్లీ ప్రజల్లోకి తీసుకువచ్చినందుకు అభినందనలు తెలియజేశారు.

### పీజీఆర్ఎస్ అర్జీలకు

# సకాలంలో నాణ్యతతో పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** పీజీఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్య మంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినా లన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశు ద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.



**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

ఓబులవారిపల్లి మండలానికి చెందిన పెంచలయ్య తన కుటుంబానికి వచ్చే దీపం పథకం తన తల్లి పేరు మీద ఉందని దీనిని తన భార్య పేరు మీదకి మార్చవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. చిట్వేలు మండలానికి చెందిన ఫణీంద్ర రెడ్డి తాను తన భూమిలో పండిన మామిడికాయలను ఒక ప్రైవేటు కంపెనీకి తోలడం జరిగిందని ప్రభుత్వం వారు మామిడి పంటకు ఇచ్చే సబ్సిడీ తనకు అందలేదని సబ్సిడీ నగదును అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవిం చుకున్నారు. కొత్తకోట మండలానికి చెందిన అమ్మ జాన్ తన భర్త ఆగస్టు 2024లో చనిపోయాడని తనకు వితంతు పింఛను రావడంలేదని తన సమస్య పరిష్కరించగలరని జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### పందుల స్వైరవిహారంతో

# అటు రైతులకు, ఇటు ప్రజలకు ఇబ్బందులు

**- రైతులు పండించిన పంటలను నాశనం చేస్తున్న పందులు**
**- పులివెందులలో పందుల బెడద**



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** పులివెందులలో పందుల బెడద ఎక్కువైంది.పందులు స్వైరవిహారంతో అటు రైతులకు, ఇటు ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. పట్టణంలోని నగిరిగుట్ట, వాసవి కాలనీ, చిన్నన్న రూములు, ఎర్రగుడి పల్లె తదితర ప్రాంతాలలో పందుల సంచారంతో దుర్వాసనతో పాటు, దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, హాస్టల్స్ వద్ద పందుల సంచారం అధికం కావడంతో విద్యార్థులకు రోగాల వ్యాప్తి తప్పడం లేదు. అలాగే పందులు రైతుల పాలిట శాపాలుగా తయారయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలోని రింగ్ రోడ్డు సమీపంలో రైతులు వేసిన శెనగ పంటను నాశనం చేస్తున్నాయి. మొలక ఎత్తిన శనిగ పంటనే నాశనం చేస్తున్నడంతో పంట చేతికి వచ్చే సమయానికి రైతులకు శనిగలు మిగిలే దాఖలాలు కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. అప్పులు చేసి పంటలు వేస్తే ఆ పంటలు పందులకు ఆహారంగా మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పంటలను కాపాడుకునేందుకు పందులకు కాపలా ఉంటున్నారు. మున్సిపల్ కమిషనర్ రాముడు ప్రజలు,రైతుల ఫిర్యాదుల మేరకు పందుల యజమానులకు పందులను పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంచాలని ఒక వారం గడువు ఇచ్చారు. గడువు ఇచ్చినప్పటికీ పందుల యజమానులు కమిషనర్ ఆదేశాలు బేకాతరు చేశారని అర్థమవుతుంది.పందుల వల్ల అటు ప్రజలకు,ఇటు రైతులకు ఇంత నష్టం జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పందులను పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంచాలని లేనిపక్షంలో రైతులకు, ప్రజలకు తుపాకులు ఇప్పించాలని కోరుతున్నారు.



### సహకార సంఘం

# ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

**- సీపీఎం, రైతు సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్**




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక కేడిసిసి బ్యాంక్ ముందు సహకార సంఘం ఉద్యోగులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మనోహర్ నాయుడు అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య,సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, రైతు సంఘం సీనియర్ నాయకులు రంగా రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జీవో నెంబర్ 36ను వెంటనే పూర్తి అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని జీతభత్యాలు డ్యూటు పద్దులు రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 తర్వాత సహకార సంఘం లో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులైజేషన్ చేయాలని పి ఏ సి ఎస్ ల ద్వారా కాకుండా డిసిసిబి ల ద్వారా రైతులకు డైరెక్ట్ గా రుణాలు ఇస్తున్నారని దీనివల్ల పిఎసిఎస్ నిర్వీరం అయిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. 2019 మరియు 2024 పెండింగ్లో ఉన్న వేతన సవరణ వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షలు వరకు ఆరోగ్య భీమ కల్పించాలని వారు తెలిపారు. గ్రాజువిటీ చట్టాలకు అనుసంధానంగా వారికి వర్తించేలా చూడాలన్నారు.అనంతరం కేడీసీసీ బ్యాంక్ ఇన్చార్జి మేనేజర్ మల్లికార్జున కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సింగిల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, ్య మండల జిల్లా నాయకులు పి.కాసన్న, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కారన్న, డివైఎఫ్ఐ నాయకులు సంజీవ, పెద్ద ఈరన్న, ఏఐటియుసి నాయకులు రంగన్న, నెట్ట కంటయ్య, గురుదాసు, సహకార సంఘం యూనియన్ నాయకులు రహంతుల్లా ,గిడ్డయ్య నాయుడు ఎర్రి స్వామి మల్లికార్జున, యేసు ప్రవక్త,అన్ని సంఘాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# శక్తి యాప్ గురించి అవగాహన





**గుంతకల్లు- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** గుంతకల్లు మండల పరిధిలోని నలగొండ గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో డబ్ల్యూ ఏఎస్ఐ 1676, డబ్ల్యూపిసి 3770లపై అవగాహన కార్యక్రమంను గుంతకల్లు వన్ టౌన్ పిఎస్ శక్తి టీం మహిళ స్టాఫ్, పిల్లలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి యాప్ డౌన్లోడ్ మరియు యాప్ యొక్క ఉపయోగాలు, మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఫ్యామిలీ కౌన్సెలింగ్ గురించి అవగాహన కల్పించడం, డయల్ 100/112, 1098, 181 నంబర్ల గురించి అవగాహన కల్పించడం, ఫేక్ ఫోన్ కాల్స్ మరియు బ్యాంకుల నుండి ఫోన్ కాల్స్ మరియు ఓటీపీ గురించి అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరాలు మరియు ఏటిఎం మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. డ్రగ్స్ గురించి అవగాహన చేయడం జరిగినది. సైబర్ నేరాల గురించి అవగాహన చేయడం జరిగిందన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం కారణంగా...ఇరువురి సస్పెన్షన్

**- ఇరువురికి చార్జీ మెమోలు, ఒకరిపై చర్యలు...**

**సింహాద్రిపురం- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరోజినీ నగర్ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సింహాద్రిపురం తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

**ఇరువురికి చార్జీ మెమోలు, ఒకరిపై చర్యలు..**

సింహాద్రిపురం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కి, అలాగే ఏడి సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డుల కార్యాలయ పరిధిలోని విలేజ్ సర్వేయర్ లకు చార్జ్ మెమోలను జారీ చేస్తూ, ఖాజీపేట మండలం ఎస్.హెచ్.ఓ. పై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# తస్మాత్ జాగ్రత్త...

**- మూడు నెలల ముందు**
**ఇదే మురికి కాలువలో పాప మృతి**
**- అయినా తెరచుకొని ఉన్న కాలువ పైకప్ప**
**- పట్టించుకోని మున్సిపాలిటీ**





**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మునిసిపల్ పార్కు పక్కనే గల పెద్ద మురికి కాలువలో సెప్టెంబర్ 10న వర్షానికి ఓ పాప చిక్కులు కొని అదే కాలువలో కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిన విషయమే ఈ మేరకు సంబంధిత మున్సిపాలిటీ అధికారులు ఆ కాలువ పైకప్పుకు అదే విధంగా పక్కనే గోడను మహమ్మతుడు చేయడం జరిగింది అయినప్పటికీ మురికి కాలువ పైభాగాన కాస్త ఓపెన్ గా పెట్టడంతో మున్సిపల్ పార్కు వెళ్లే చిన్న పిల్లల సైతం తొంగి చూడడం వంటివి జరగడంతో ప్రమాదవశాత్తు చిన్నపిల్లలు ఈ కాలవల పడే సూచనలు ఉన్నాయని పలుమార్లు సిబ్బందికి తెలిపిన కాలువపై అలాగే తెరచి ఉంచడంతో ప్రమాదం చోటుచేసుకునే ఉందని నిత్యం పార్కుకు వచ్చి పోయే ప్రజలతో పాటు ఆ ప్రాంతంలోని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత మున్సిపాలిటీ అధికారులు తగు చర్యలు తీసుకొని మురికి కాలువ పై తెలుసుకొని ఉన్న గుంత కు ఏదైనా మరమ్మతులు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రమేశ్ బాబు ఎన్నిక చెల్లదు..

**- త్వరలో క్రిమినల్ కేసు బుక్ చేస్తాం**

**- ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 8:** సంఘం బైలాస్ యాక్ట్ మార్గదర్శకాలను తుంగలో తొక్కి డ్రైవర్ల సంఘం అధ్యక్షుడిగా తాము ఎంపిక అయ్యామంటు పత్రిక లో రాయించుకొని ప్రభుత్వాన్ని పక్కదారి పట్టిస్తున్న రమేష్ బాబు, సభ్యత్వం లేని ఆల్ ఇండియా అధ్యక్షుడనీ చెప్పుకునే నాగేశ్వరావు అనే వ్యక్తుల ఎన్నిక చెల్లదని రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు తెలిపారు. రెండున్నరేళ్లుగా ఎన్నికలు నిర్వహించలేదు. రాష్ట్ర కమిటీ అనుమతి లేకుండా ఎలా తమకు తాము సొంతంగా ప్రకటించుకుంటారని, వారి టర్మ్ ముగిసినా ఇంకా తానే అధ్యక్షుడునని ఆఫీస్‌కు సంబంధించిన బిల్డింగ్ తాళాలు తన వద్దే ఉంచుకున్న రమేష్ బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేసారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )